నవభూమి
జిల్లా అనుబంధం
22 డిసెంబర్,2024 ఆదివారం | పేజీలు:11
www.epaper.navabhoomi.in

### జన హృదయ నేత...

# సంక్షేమ ప్రదాత

- ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు
- ఇచ్చిన హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వం
- అనంతపురం జిల్లా వైఎస్సార్సీపీ నేత ఆలూరు సాంబ




**అనంతపురం డిసెంబర్ 21 నవభూమి** దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకులు చేయని విధంగా కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని చెరువు కట్ట దగ్గర ఉన్న దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆలూరు సాంబ శివారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. అనంతరం పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగనన్న చేసిన అభివృద్ధికి నిదర్శనగా ప్రతి గ్రామంలో ఆయన జన్మదినాన్ని ప్రజలు జరుపుకుంటున్నారన్నారు. జగనన్న తన పాలనలో పేదలకు నేరుగా ఎవరి ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు అందించారన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజల మోసపోయారన్నారు. కూటమి ప్రభుత్వం హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. టీడీపీ కి ఓట్లు వేసిన వాళ్ళు చంద్రబాబు నాయుడు మరికొంత ఎక్కువ హామీలు ఇవ్వడంతో ఓటు వేశామని, పింఛన్ల తప్ప ఆరు నెలలు అవుతున్నా సూపర్ సిక్స్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. జగనన్న పాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేయాలన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉన్న పింఛన్లని తొలగిస్తూ పేద ప్రజల కడుపు కొడుతున్నారన్నారు. సంపద సృష్టిస్తానంటూ గొప్పలు చెప్పిన చంద్రబాబు నాయుడు ఈరోజు రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తూ... ప్రభుత్వ ఆస్తిని ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేస్తూ ఆ డబ్బుతో అమరావతిని నిర్మిస్తానంటూ ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికలలో ప్రజలు గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జగనన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన సుఖసంతోషాలతో ఉండాలని దేవుణ్ణి కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






### ఘనంగా నారా బ్రాహ్మణి

# జన్మదిన వేడుకలు



**దెందులూరు డిసెంబర్ 21 నవభూమి** సినీ హీరో నందమూరి బాలకృష్ణ కుమార్తె. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నయుడు కోడలు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి. నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలు దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ ( మిల్లు బాబు). దెందులూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దెందులూరు మండలం మాజీ వైఎస్ ఎంపిపి మోతుకూరి నాని బాబు. ఆధ్వర్యంలో టిడిపి మహిళా నాయకురాలు నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ. చల్ల చింతలపూడి గ్రామ మాజీ సర్పంచ్ ముమ్మిడి మోహనరావు. పెరుగు గూడెం గ్రామం మాజీ సర్పంచ్ యలమర్తి హేమ శ్రీనివాస్. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పావులూరి దశరథరామయ్య. చల్ల చింతలపూడి గ్రామ పార్టీ అధ్యక్షులు వేమన రాము గౌడ్. ముప్పవరం గ్రామం మాజీ సర్పంచ్ టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కుచ్చర్లపాటి పాటేశ్వరరావు. దెందులూరు గ్రామంలో గారపాటి కొండయ్య చౌదరి ఇప్పిలి వెంకటేశ్వరరావు. పోతునూరు గ్రామంలో బొడ్డేటి మోహన్ బాబు . నున్న లక్ష్మణ్ బాబు. బాయ్ రాంప్రసాద్. ఎర్నేటి పండు. గోపన్నపాలెం గ్రామంలో గ్రామ టిడిపి అధ్యక్షులు చింతా సుబ్బారావు. టిడిపి నాయకులు మార్గం సత్యనారాయణ ఏనుగు కేబుల్ శీను పూజారి శ్రీనివాసరావు ఏనుగు రామకృష్ణ. బొర్రా చందు. కొలంటి భవాని ప్రసాద్. జనసేన నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు. కాలాయిగూడెంలో గ్రామ టిడిపి అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు. టిడిపి నాయి బ్రాహ్మణుల సాధికారిక సంఘం కొప్పాక వెంకటేశ్వరరావు కొండతో పాటు పలుగ్రామాల్లో నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బాజాపా నాయకులు పాల్గొన్నారు



# ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలి

## అంతర్జాతీయ ధ్యాన దినోత్సవంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం, డిసెంబర్ 21 : నవభూమి** ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం అనంతపురం నగరంలోని ఫస్ట్ రోడ్, శివాలయంలోని ధ్యాన మందిరంలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భారత దేశ సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని, ధ్యానం ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా ఉండాలని, ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలన్నారు. ధ్యాన విశిష్టతను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని, చిన్నతనం నుంచే పిల్లలకు కూడా అలవాటు చేయాలని, మనసును, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతిరోజు 1 గంటైనా ధ్యానం కోసం కేటాయించాలని తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మనశ్శాంతి కనిపించడం లేదని, ధ్యానం వలన అనేక ప్రయోజనాలతో పాటు ఆరోగ్యం బాగుంటుందని, సర్వరోగ నివారణగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ సమస్త డాక్టర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల అంతర్గత అవయవాలు ఆరోగ్యంగా ఉండి, మనిషి ఆరోగ్యం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, వివేకానంద యోగా కేంద్రాల గౌరవ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, బ్రహ్మ విశ్వకుమారి సమస్త ప్రతినిధులు శారద, వివేకానంద యోగా కేంద్రం అర్ట్స్ కళాశాల సెంటర్ ఆంజనేయులు, హార్ట్ ఫుల్ నెస్ సంస్థ, పతంజలి యోగ సమితి, సత్యసాయి ధ్యాన మండలి, శ్రీ రామ కృష్ణ సేవా సమితి, ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఈషా ఫౌండేషన్, ధ్యాన సంస్థ ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుతి ప్రసాద్ ప్రాణాయామ మరియు ధ్యానం చేయించారు. దివాకర్, ఆంజనేయులు, పుల్లయ్య, తారక్, శ్రీనివాసులు శెట్టి, చెన్నకేశవులు, రవి, శ్రీధర మూర్తి, ఇషా రవి మొదలగు అనేకమంది కార్యక్రమంలో పాల్గొని యోగ విశిష్టతను, నేటి సమాజ అవసరమని అనేక విషయాలను తెలియజేశారు.

# హైందవ శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయండి

## కొండలరావు పాలెంలో హైందవ వాల్పోస్టర్లను విడుదల చేసిన టిడిపి నేతలు

**దెందులూరు డిసెంబర్ 21 నవభూమి** విజయవాడలో జనవరి ఐదో తేదీన జరగనున్న విశ్వహిందూ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ హైందవ శంఖారావం బహిరంగ సభను ప్రతి ఒక్కరు వేలాదిగా తరలివచ్చి హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం కృషి చేయాలని కొండలరావు పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాలడుగు నరసింహారావు పలువురు హిందూ పరిషత్ సభ్యులు అన్నారు. దెందులూరు నియోజకవర్గం లోని పెదవేగి మండలం కొండలరావు పాలెం గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద హైందవ శంకరావం బహిరంగ సభ ఆహ్వాన కరపత్రాలను పలువురు ప్రదర్శించి పంపిణీ చేశారు విశ్వ హిందూ పరిషత్ ధర్మో రక్షత రక్షితః దేవాలయాల రక్షించేందుకు హిందువులందరూ కలిసి పని చయాలని దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగించే లాగా దేవాలయ నిర్వహణలో చేయాల్సిన సంస్కరణలపై నిర్వహించే బహిరంగ సభను అందరు విజయవంతం చేయాలని వారు కోరారు



## దెందులూరులో విజయవాడ డాక్టర్ రమేష్ ఆస్పత్రి చైర్మన్

# సీతారామ్మోహనరావు జన్మదిన వేడుకలు

- ఘనంగా బ్రహ్మయ్య అండ్ కో ఆడిటర్ మద్దిపాటి సీతారామ్మోహన్రావు జన్మదిన వేడుకలు
- అక్షయపాత్ర ఆవరణలో స్వర్గీయ మద్దిపాటి కస్తూరి. లక్ష్మీనారాయణ చౌదరి విగ్రహాల ఆవిష్కరణ
- పాల్గొన్న పలువురు సినీ ప్రముఖులు. విజయవాడ రమేష్ హాస్పటల్ ఎండి రమేష్ బాబు
- పలువురు రాజకీయ సినీ వ్యాపార ప్రముఖులు









**దెందులూరు డిసెంబర్ 21 నవభూమి** దెందులూరు గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖులు. బ్రహ్మయ్య అండ్ కో ఆడిటర్. విజయవాడ డాక్టర్ రమేష్ గుండె వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్. అక్షయపాత్ర నిర్వాహకులు మద్దిపాటి సీతారామ్మోహన్రావు జన్మదిన వేడుకలు దెందులూరు గ్రామంలోని అక్షయపాత్ర ఆవరణలో పలువురు విద్యా వైద్య రాజకీయ ప్రముఖుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రముఖులు స్వర్గీయ మద్దిపాటి లక్ష్మీనారాయణ చౌదరి సతీమణి రాయపాటి శైలజ. బ్రహ్మయ్య అండ్ కో కంపెనీ నిర్వాహకులు మరియు సిద్ధార్థ అకాడమీ చైర్మన్ పాలడుగు లక్ష్మణరావు. దేవదాసు సినీ హీరో రామ్ తండ్రి పోతినేని మురళి. విజయవాడ గుండె రమేష్ ఆస్పత్రి ప్రధాన వైద్యులు. ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ రమేష్ బాబు. సినీ ప్రముఖులు ఉషా పిక్చర్ అధినేత వడ్లపట్ల ఉషా బాలకృష్ణారావు. స్రవంతి మూవీస్ సినినిర్మాత రవికిషోర్. ప్రముఖులు రమేష్ ఆస్పత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజర్ యలవర్తి కార్తీక్ చౌదరి. పిరమిడ్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజర్ ఆలూరి ఆనంద్. విజయవాడ డాక్టర్ రమేష్ ఆసుపత్రి అకౌంటెంట్ ఆలూరి శైలజ రాణి. కనకమహాలక్ష్మి బ్యాంకు చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు. గ్రామ ప్రముఖులు వీరమాచినేని మృత్యుంజయ బాబు. వందలాదిమంది సినీ రాజకీయ వ్యాపార ప్రముఖుల ఆధ్వర్యంలో మద్దిపాటి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మద్దిపాటి సీతారామ మోహనరావు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వర్గీయ మద్దిపాటి కస్తూరి స్వర్గీయ మద్దిపాటి లక్ష్మీనారాయణ చౌదరిల విగ్రహాలను మద్దిపాటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మద్దిపాటి రామ్మోహన్ రావు. కోడలు రాయపాటి శైలజ. మేనల్లుళ్లు పోతినేని రమేష్ బాబు. పోతినేని మురళీ తదితర కుటుంబ సభ్యులతో కలిసి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండలానికి చెందిన రాజకీయ ప్రముఖులు కలపాల చంద్రశేఖర్ బుజ్జి. గారపాటి కొండయ్య చౌదరి. ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్. పెనుబోయిన మహేష్ యాదవ్. షేక్ జహీర్ అహ్మద్. కమ్మ అప్పారావు అక్షయపాత్ర నిర్వహణకు వంశీ ధార దాస. మాగంటి సురేంద్రనాథ్ చౌదరి. ఏలూరు డాక్టర్ రమేష్ ఆస్పత్రి జనరల్ మేనేజర్ శివప్రసాద్. తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మద్దిపాటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**దెందులూరు** గ్రామం తో పాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో విద్య వ్యాప్తి తో పాటు వైద్యం. పేదలకు ఉచిత ఆహార పంపిణీ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న దెందులూరు గ్రామానికి చెందిన ప్రముఖులు మద్దిపాటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మద్దిపాటి సీతారామ మోహనరావు మద్దిపాటి సీతారామ మోహనరావు జన్మదిన వేడుకలు సందర్భంగా దెందులూరు గ్రామ శివారు సత్యనారాయణపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ప్రముఖ పారిశ్రామికవేత్త కలపాల చంద్రశేఖర్ బుజ్జి. దెందులూరు నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి. దెందులూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్. ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్. సత్యనారాయణపురం సాగునీటి వినగదారుల సంఘం అధ్యక్షులు పర్వతనేని రంగారావు. పలువురు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మద్దిపాటి సీతారామ మోహనరావుకు బొకేను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఏలూరు టౌన్ అధ్యక్షులు కాకర్ల శ్రీను. వీరమాచినేని మృత్యుంజయరావు. తదితరులు ఉన్నారు

మద్దిపాటి సీతారామ మోహనరావు





## అనంతలో.. పండుగలా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు





**అనంత పురం డిసెంబర్ 21 నవభూమి** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అనంతపురం నగరంలోని కమలా నగర్ లో గల నిరాశ్రయ వృద్ధుల ఆశ్రమంలో వైయస్సార్ సీపీ బిసి విభాగం రీజనల్ కన్వీనర్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా పండ్లు, బ్రెడ్, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వైయస్సార్ సీపీ మైనారిటీ నాయకులు కట్టుబడి తనిషా ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రాజీవ్ కాలనీ లోని నేషనల్ పార్క్ వద్దనున్న వృద్ధ ఆశ్రమంలో వైయస్సార్ సీపీ నాయకులు దూదేకుల బాషా,దూదేకుల రహీం ల ఆధ్వర్యంలో బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. రాప్తాడు నియోజవర్గం రాప్తాడు మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసీపీ నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిత్ర వెంకటేష్ గోవింద్ రెడ్డి, నాగన్న, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతపురం నగరంలోని రెండవ రోడ్ లోని వైసిపి కార్యాలయంలో అనంతపురం జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి, వక్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, రమేష్ గౌడ్, నగర అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గణితానికి గమ్యం భాష్యం

# నేర్చుకుంటే 'మణి'తం

◆ ఘనంగా శ్రీనివాస రామానుజన్ జన్మదినం









**ఆదోని,డిసెంబరు21(నవభూమి ప్రతినిధి):** భాష్యం విద్యా సంస్థలు గణితానికి గమ్యం చూపిస్తున్నాయని, నేర్చుకుంటే "మణి"తం(పతకం లేదా రత్నం) తథ్యమని గవర్నమెంటు కాలేజి జూనియర్ లెక్చరర్ రమేష్ అన్నారు. గణితమేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం భాష్యం బ్రాంచి 1లో ప్రిన్సిపాల్ సురేంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జూనియర్ లెక్చరర్ రమేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ గారు కూడా ఒకరని , ఈయన భారతదేశానికి చెందిన ప్రముఖ గణిత శాస్త్రవేత్త కావడం గమనార్హమన్నారు. పది సంవత్సరాల వయసులోనే గణత శాస్త్రంతో అనుబంధం పెంచుకున్న త్రికోణమితి మీద రాసిన పుస్తకాలను చదివి పూర్తిగా అవగాహన చేసుకొని, పదమూడు సంవత్సరాలు నిండే సరికల్లా ఆ పుస్తకాన్ని పరిపూర్ణంగా అర్థం చేసుకొని, సొంతంగా సిద్ధాంతాలు కూడా తయారు చేయడం ప్రారంభించే స్థాయికి ఎదిగిన ప్రజ్ఞావంతుడు రామానుజన్ అని సాయి డిగ్రీ కాలేజీ లెక్చరర్ రమేష్ అన్నారు. భాష్యం విద్యా సంస్థల సీఈఓ బెల్లంకొండ అనిల్కుమార్ మాట్లాడుతూ లెక్కల వల్ల కొడుకుకి పిచ్చి పడుతుందేమోనని భయపడిన రామానుజన్ తండ్రి ఆయనకు పెళ్లి చేశారని తెలిపారు. సంసారం గడవడానికి 25 రూపాయల వేతనం మీద రామానుజన్ గుమాస్తాగా పనిచేసారన్నారు. గణితంలో ఆయన ప్రదర్శిస్తున్న ప్రజ్ఞను చూచి ఏ డిగ్రీ లేకపోయినా మద్రాసు విశ్వవిద్యాలయం నెలకు 75 రూపాయల ఫెలోషిప్ మంజూరు చేసిందని బెల్లంకొండ అనిల్కుమార్ తెలిపారు. భాష్యంలో గణిత మేధావులు తయారవుతున్నారని, దాంతో పాటు లాజికల్ థింకింగ్ పెంచుకోవాల్సిన అవసరం ఉందని బెల్లంకొండ అనిల్కుమార్ అన్నారు. జడ్ఈఓ కవిత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో గణితంలో పట్టు సాధించాలన్నారు. భాష్యం బ్రాంచి వన్ ప్రిన్సిపాల్ సురేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రామానుజన్ స్ఫూర్తిగా కొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. విద్యార్థులు గణితాన్ని చూసి భయపడకూడదు అన్నారు. ఫార్ములాలపై పట్టు సాధిస్తే కష్టతరమైన లెక్క అయినా సులువుగా చేయగలరని ప్రిన్సిపాల్ సురేంద్రబాబు అన్నారు. గణితంలో విద్యార్థులకు సులువుగా అర్థం అయ్యే రీతిలో భాష్యం విద్యా సంస్థలలో మ్యాథ్స్ ఎక్స్పోను నిర్వహిస్తుంటామని తెలిపారు. లిటిల్ ఛాంప్స్ హెచ్.ఎం. శిరీష మాట్లాడుతూ మనిషి జీవితం లెక్కలతో ముడిపడిరదని, లెక్కలు నేర్చుకోకపోతే "లెక్క" రాదని నవ్వులు పువ్వులు పూయించాయి. గణితం టీచర్ కుమారి మాట్లాడుతూ అసలు లెక్కలు రానివాడు లెక్కలోకే రాడని మరింత నవ్వులు పువ్వులు పూయించాయి. మ్యాథ్స్ ఎక్స్పో , గణిత రంగుల పోటీలు, తదితర కార్యక్రమాలను విద్యార్థులకు నిర్వహించారు. కార్యక్రమంలో గణిత మాస్టార్లు తాహేర్ భాష, దినేష్, జానకి, కుమారి, గీతా, షహజాదిలను ఘనంగా పాఠశాల మేనేజ్మెంట్ ఘనంగా సత్కరించింది. అభినందించింది.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని చింతమనేని అన్నారు

**దెందులూరు డిసెంబర్ 21 నవభూమి** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు శు క్రవారం దెందులూరు గ్రామంలో క్రిస్మస్ వేడుకలు సందర్భంగా దెందులూరు లో రక్షణ సైన్యం – దెందులూరు సేనస్థానం వారు నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్షణ సైన్యం పాస్టర్ తో పాటు గా ఆర్.సి.యం చర్చ్ విచారణ గురువు ఫాదర్ గోడి అమన్ రాజా. టిడిపి దెందులూరు నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి. గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ. గ్రామ టిడిపి అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్. సంఘస్తులు క్రైస్తవులు పెద్ద ఎత్తున క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం జరిగింది





## ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

### జైలులో ఖైదీలకు యోగా ధ్యానంపై శిక్షణ





**దెందులూరు డిసెంబర్ 21 నవభూమి** ప్రతి ఒక్కరూ ధ్యానం, యోగ వంటివి వారి జీవితంలో భాగం చేసుకోవాలని ప్రముఖ ప్రభుత్వ యోగ ఉపాధ్యాయుడు దెందులూరు గ్రామానికి చెందిన కొత్తపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏలూరులో ని జిల్లా జైల్లో ఖైదీలకు యోగ, ధ్యానంపై శిక్షణ, వాటి ఫలితాలను వివరించి, ఆసనాలు చేయించారు. ఇందులో భాగంగా యోగాసనాలు వాటి ప్రాముఖ్యత కలిగే ప్రయోజనాలను ఖైదీలకు వివరించారు. మహిళా ఖైదీలకు ప్రముఖ యోగ శిక్షకురాలు గుళ్లా సింధు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో ఖైదీలతో పాటు జైలు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వైయస్ జగన్ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేశారు

### జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం డిసెంబర్ 21 నవభూమి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని స్థానిక 2వ రోడ్డులోని వై.యస్.ఆర్.సి.పి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో అనంతపురము వై.యస్.ఆర్.సి.పి జిల్లా అధ్యక్షులు , మాజీ శాసన సభ సభ్యులు అనంత వెంకట రామి రెడ్డి ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొని కేక్ కట్ చేసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్య, వైద్యం, వ్యవసాయము ఇలా అన్ని రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో, ప్రజలను సంక్షేమ బాటలో, మహిళలను సాధికారత దిశగా నడిపించి, రైతన్నలను నిజమైన అన్నదాతలుగా నిలబెట్టి, గ్రామ స్వరాజ్యాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపించిన ఘనత వై.యస్.జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని, గెలుపోటములతో సంభందం లేకుండా, నిత్యం ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే జననేత జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు మంగమ్మ , నగర పాలక సంస్థ మేయరు, డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య కార్పొరేటర్లు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు, వై.యస్.ఆర్.సి.పి పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని కేక్ కట్ చేసి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.




# ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుక

- కూటమి ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి ఇప్పుడు డబ్బులు లేవని అంటున్నారు
- మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపిన నేతలు
- జగన్ మోహన్ రెడ్డి అధికారం కోల్పోవటం బాధాకరం





**కుక్కునూరు(నవభుమి)డిసెంబర్ 21 :-** ఈరోజు వైయస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి గారి 52వ జన్మదిన వేడుకలను కుక్కునూరు ప్రధాన కూడాలి, సంజయనగర్ యందు ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజశేఖరరెడ్డి గారి విగ్రహనికి పూలమాలలు వేసి నివాలు అర్పించరు, అనతరం జగన్మోహన్ రెడ్డి గారి పుట్టినరోజును కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు.అనతరం స్కూల్ లో ఉన్న చిన్న పిల్లలకు మిఠాయిలు పంచి కేకు ముక్కలను పంపిణి చేసారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వద్ద ఉన్న పేషెంట్స్ కి పండ్లు, బ్రెడ్ ప్యాకేట్స్ అందించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డిగారు అధికారం కోల్పోవటం వలన బీద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అర్హులు అయిన ప్రతి ఒక్కరికి ఏమి సంక్షేమ పథకాలు అందటం లేదు అని అన్నారు.కూటమి ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి ఇప్పుడు డబ్బులు లేవు అని ప్రజలను మభ్య పెడుతూ చేతులు దులుపు కోవటం సోసం చూస్తున్నారు అని అన్నారు.ఇచ్చిన ఒక్క పథకాన్ని కూడా సక్రమంగా ఇచ్చే పరిస్థితో కూటమి ప్రభుత్వం లేదు అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి గారు ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హమిలనే కాకుండా ఇవ్వని పథకాలు కూడా నెల నెల టైం పెట్టి అమలు చేసారు అని గుర్తుచేశారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు, రైతు భరోష, 18 నుండి 45 సంవత్సరాల లోపు మహిళకు 18,500 డబ్బులు ఎప్పుడు అమలు చేస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా,ప్రతినిధులు, మండల నాయకులూ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ కలలు కనండి..సాకారం చేసుకోండి

- రెవ.పిడుగు ఇజ్రాయేల్ భరత్ హెరాల్డ్
- మిల్టన్‌లో క్రిస్మస్ వేడుకలు వెల్‌డన్



**ఆదోని,డిసెంబరు21(నవభూమి ప్రతినిధి):** కలలంటే నిద్రపోయేటప్పుడు వచ్చేవి కావని, ప్రతి విద్యార్థి తన జీవిత గమ్యం కొరకు కలలు కనాలని, వాటిని సాకారం చేసుకోవాలని ఆదోని సీఎస్ఐ హెూలీ ట్రినిటీ చర్చి రెవ.పిడుగు ఇజ్రాయేల్ భరత్ హెరాల్డ్ అన్నారు. మిల్టన్ గ్రామర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకులు కరస్పాండెంట్ రమేష్‌బాబు అధ్యక్షతన, ప్రిన్సిపాల్ నాగరాజు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన రెవ. పిడుగు ఇజ్రాయేల్ భరత్ హెరాల్డ్‌తో పాటు విశ్రాంతఉపాధ్యాయుడు, కార్టునిస్టు అయిన ఎస్.డి. ప్రసాద్, సీనియర్ జర్నలిస్టు మేసా డేవిడ్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవ.పిడుగు ఇజ్రాయేల్ భరత్ హెరాల్డ్ విద్యార్థులకు క్రిస్మస్ గ్రీటింగ్స్‌తో కూడిన ఆశీర్వాదాలను అందిస్తూ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. అందరినీ ఆకట్టుకున్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో డాక్టర్ లేదా ఇంజనీర్ లేదా కలెక్టర్ .. ఇలా జీవితంలో ఏదో ఒక కలగా ఎంచుకొని సాకారం చేసుకోవాలన్నారు. మిల్టన్ మేనేజ్‌మెంట్ విద్యార్థులందరని ఒక ఉన్నత స్థాయికి చేర్చడానికి ఒక కలగా ఎంచుకుని నిరంతరం శ్రమించడం అభినందనీయమన్నారు. కరస్పాండెంట్ రమేష్‌బాబును ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు. రెవ.పిడుగు ఇజ్రాయేల్ భరత్ హెరాల్డ్ విద్యార్థులతో మాట్లాడుతూ ఒక కథను వినిపిస్తూ 'పిడుగు'ల ప్రశ్నలను కురించారు. ఒక పాఠశాలలో దొంగ పడి క్లాస్‌రూంల మీదుగా పరుగెడుతున్నాడని తెలిపారు. ముందుగా తెలుగు తరగతి మీదుగా దొంగ పరుగెడుతుంటే చూచిన విద్యార్థులు ఏమని అరుస్తారు అని ప్రశ్నించారు. దొంగా..దొంగా అని సమాధానమిచ్చారు విద్యార్థులు. మరి ఇంగ్లీషు తరగతి మీదుగా పరుగెడుతున్న దొంగను చూసిన విద్యార్థులు ఏమని అరుస్తారన్న దానికి సమాధానంగా తీఫ్..తీఫ్ అని అరుస్తారని, హింది తరగతి మీదుగా పరుగెడుతున్న దొంగను చూసి చోర్..చోర్ అని అరుస్తారని ఆయన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. మరి దొంగ గణితం తరగతి మీదుగా పరుగెడుతుంటే ఏమని అరుస్తారని రెవ. పిడుగుఅడిగిన దానికి సమాధానం గా విద్యార్థులు 420..420 అని అరుస్తారు అనడంతో నవ్వులు పువ్వులు విరబూసాయి. చివరకు సయిన్స్ తరగతి మీదుగా దొంగ పరుగు లంకించుకుంటే? విద్యార్థులు ఏమని అరుస్తారని రెవ. పిడుగు ప్రశ్నకు మైదానంలో విద్యార్థుల మధ్య నిశ్శబ్దం రాజ్యమేలింది. బుర్ర గోక్కోవడం విద్యార్థుల వంతయింది. చివరకు "కే2'గాడు అని సయిన్స్ విద్యార్థులు అరిచి వుంటారని రెవ. పిడుగు ఇజ్రాయేల్ భరత్ హెరాల్డ్ అంటూ నర్మగర్భంగా చెప్పడంతో మిల్టన్ మైదానం నవ్వులతో నిండిపోయింది. చప్పట్లతో మారు మ్రోగిపోయింది. కాగా క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని జింగిల్ బెల్స్.. జింగిల్ బెల్స్ అంటూ విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, కార్టూనిస్టు ఎస్.డి. ప్రసాద్ పాట పాడి విద్యార్థులను ఉర్రూతలూగించారు. కాగా అతిథులందరికీ సత్కార కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు క్రిస్మస్ గీతాలను ఆలపించారు. క్రిస్మస్ కేక్ కటింగ్ కరస్పాండెంట్ రమేష్ బాబు నిర్వహించి వచ్చిన వారందరికీ నోరు తీపి చేశారు. వేడుకల్లో ప్రిన్సిపాల్ నాగరాజ్, రంగస్వామి, సుశీల,అబ్రహాం, వెంకటేష్ అలియాస్ పీఈటీ అన్న , మరియమ్మ, సునీత, లావణ్య, మెహరున్నీసా, ఎస్.ఎం.డి. ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు. చివర్లో అందరూ మిల్టన్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు వెల్‌డన్ అంటూ కితాబునిచ్చారు.















# వైయస్ జగన్మోహన్ రెడ్డికి తగ్గని క్రేజ్

- అంగరంగ వైభవంగా ఉమ్మడి జిల్లాలో వైయస్ జగన్ జన్మదిన వేడుకలు
- అనాథ ఆశ్రమాల్లో, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ
- పలు నియోజవర్గాల్లో భారీగా వెలసిన వైసిపి అభిమానుల ఫ్లెక్సీలు
- భారీ కేకులను కట్ చేసి అందరికీ అందించిన వైనం



















**అనంతపురం బ్యూరో డిసెంబర్ 21 నవభూమి** వైసిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం అనంతపురం జిల్లాలో, సత్యసాయి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో అనంతపురం ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషా శ్రీ చరణ్ ఆధ్వర్యంలో ఒకరోజు ముందుగానే వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం పెనుగొండ నియోజకవర్గంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో పెనుగొండ పట్టణంలోని వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి బర్త్డే సందర్భంగా కేకును కట్ చేసి ప్రజలకు అందించారు. రాప్తాడు నియోజకవర్గం లో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో రాప్తాడు మండల కేంద్రంలో వైసీపీ పార్టీ కార్యాలయంలో వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా వైభవంగా జరిపారు. అలాగే హిందూపురం పట్టణ కేంద్రంలో హిందూపురం వైసిపి సమన్వయకర్త కురుబ దీపిక, ఆమె భర్త వేణు ఆధ్వర్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు ఉన్నప్పుడు ప్రజలకు అందించిన సేవల గురించి వారు ప్రజలకు వివరించారు. మడకశిరలో వైసిపి సమన్వయకర్త ఈరలకప్ప ఆధ్వర్యంలో, కదిరిలో వైసీపీ సమన్వయకర్త మక్బూల్, గుంతకల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో, శింగనమల నియోజకవర్గంలో మాజీ ప్రభుత్వ విద్య సలహాదారు వైసీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం మండలం చెరువు కట్ట సమీపాన ఉన్న వైయస్ విగ్రహానికి ఆలూరు సాంబశివారెడ్డి నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రోగులకు పాలు బెడ్లు అందించడంతోపాటు రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఉరవకొండలో మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే కళ్యాణ్ దుర్గం మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో వైయస్ జగన్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. అలాగే పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంటా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి బర్త్డే విషెస్ తెలిపారు. ధర్మవరంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆధ్వర్యంలో వారి అభిమానులు జగన్ జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో 63 మండలాల్లో మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలోని 63 మండలాల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోటో కలిగిన ఫ్లెక్సీలను భారీగా ఏర్పాటు చేశారు. ఇటీవల సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ పార్టీకి ఫలితాలు నిరాశ పరిచినప్పటికీ వైసిపి నాయకుల్లో, కార్యకర్తల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఈ వేడుకలను చూస్తుంటే ఆయన క్రేజ్ ప్రజల్లో తగ్గలేదని పలువురు వైసీపీ శ్రేణులు చర్చించుకుంటున్నారు.





## జననేత,మాజీ సీఎం జగన్‌కి జన్మదినం శుభాకాంక్షలు తెలిపిన గోర్శ జయ

### మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినం వేడుకల్లో పాల్గొన్న గోర్శ జయ





**నెల్లూరు,డిసెంబర్ 21, (నవభూమి)::** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గం కార్యాలయంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు గోర్శ జయ పాల్గొని..నాయకులు,కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేసి.. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరానికి భారీ ఎత్తున యువత పాల్గొని.. రక్తదానం చేశారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు గోర్శ జయ మాట్లాడుతూ జననేత,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జగన్మోహన్ రెడ్డి పాలనలో భారతదేశంలోనే ఎక్కడ లేని విధంగా అర్హులైన అందరికీ ఇంటి గడప వద్దకే సంక్షేమ పథకాలు అందించిన.. ప్రజల గుండెల్లో ప్రజానేతగా జగన్మోహన్ రెడ్డి స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు.ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఇటువంటి జననేత,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు.మళ్లీ కాబోయే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని స్పష్టం చేశారు.

## శరవేగంగా సిసి రోడ్డు నిర్మాణం



**కుక్కునూరు (నవభూమి) డిసెంబర్ 21:-** స్థానిక మండలంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో దాచవరం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం పనులు జోరుగా కొనసాగుతున్నాయి. దాచవరం నందు సీసీ రోడ్డు నిర్మాణ పనులను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగు గారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో 5 సంవత్సరములు నోచుకోని పనులను మన ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల కాలంలోనే ప్రతీ ఊరు -వాడ,మారు మూల ప్రాంతంలో కూడా సీసీ రోడ్డు నిర్మించడం చాలా ఆనందంగా ఉందని ఇంకా ముందు ముందు మన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మొత్తం నెరవేరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తన వెంట తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ కుక్కునూరు ఉపసర్పంచ్ పిచ్చుక రాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ బొల్లి కృష్ణార్జునరావు, కుచ్చర్లపాటి రమణ రాజు,చుంచు సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## ప్రపంచ చీర అలంకరణ దినోత్సవం పివికెకే ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా నిర్వహణ



**అనంతపురం డిసెంబర్ 21 నవభూమి** అనంతపురం జిల్లా రుద్రంపేట రోడ్డులోని పివికెకే ఇంజనీరింగ్ కాలేజ్ (అటానమస్) నందు మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ చీర అలంకరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కళాశాల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ టి. శ్రీనివాసులు రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు, భారతీయ సంస్కృతిలో చీరకట్టుకు ఉన్న ప్రత్యేకతను వివరించారు. వారు మాట్లాడుతూ, "చీర మన సంప్రదాయాలకు ప్రతీక. ప్రపంచంలోని పలు దేశాలు కూడా మన భారతీయ సంప్రదాయాలను అవలంబించడం గర్వకారణం. చీరకట్టులోని అందాన్ని రాబోయే తరాలకు అందించడంలో ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంది," అని తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాలలోని మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు వివిధ రకాల చీరకట్టులలో మెరుస్తూ ర్యాంప్ వాక్ నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్తమ చీరకట్టుకు ఎంపికైన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ దీప్తి జోర్దానా, మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ డాక్టర్ ఎ. పావని, సహకన్వీనర్ మిస్ వై. మమత, మరియు మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.సాంస్కృతిక వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల మధ్య విశేషంగా ప్రేరణను కలిగించింది.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుక

**యర్రగొండపాలెం (నవభూమి)** య ర్రగొండపాలెం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలు.ఘనంగా నిర్వహించారు యర్రగొండపాలెం పట్టణంలో వైయస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్,వైసీపీ ప్రజాప్రతినిధులు,వైసీపీ నాయకులు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి సంబరాలు చేసుకున్న శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ , వైసీపీ ప్రజాప్రతినిధులు,వైసీపీ నాయకులు,అభిమానులు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 1000 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు,పండ్లు, చీరలు పంపిణీ చేసిన యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ,మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు





# ప్రతి పథకాన్ని గ్రామాలకు చేరువ చేయాలి

- పార్లమెంటు సభ్యుడిగా జిల్లా ప్రజలకు న్యాయం చేయడం నా బాధ్యత
- నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి








**నెల్లూరు,డిసెంబర్ 21,(నవభూమి):**నెల్లూరు నగరంలోని జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయం, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ,ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి,కావలి,ఉదయగిరి ఎమ్మెల్యేలు దగ్గుమాటి కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలు అందరికీ అందాలనే అత్యున్నత లక్ష్యంతో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ దిశ కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.నెల్లూరు పార్లమెంటు సభ్యుడిగా తను ప్రజలకు న్యాయం చేయడం తన బాధ్యత ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను పర్యవేక్షిస్తూ, సమన్వయం చేసుకోవడమే ఈ దిశ సమావేశం ముఖ్య ఉద్దేశంగా తెలియజేశారు.జిల్లా అభివృద్ధి ప్రణాళిక,ప్రభుత్వశాఖల మధ్య సమ్వనయంపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం, అమలు చేయడానికి ప్రతి మూడు నెలలకొకసారి ఈ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వం 67 అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని,ప్రతి పథకం ప్రయోజనాన్ని నెల్లూరు జిల్లా ప్రజలకు అందించడం,జిల్లా అభివృద్ధికి కృషి చేయడం పార్లమెంటు సభ్యుడిగా తన బాధ్యత అని అన్నారు.ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసినప్పుడు ఆయన ప్రధానంగా ఈ కమిటీ సమావేశంపైనే తనతో ప్రస్తావించారని,జిల్లాలో ఈ కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని తనతో చెప్పారన్నారు.గుజరాత్ లో కేంద్ర జలశక్తి మంత్రి చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని తన పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని,ఒకసారి ఆ నియోజకవర్గాన్ని సందర్శించి అధ్యయనం చేయాలని ప్రధాని సూచించినట్లు ఎంపీ చెప్పారు. జిల్లాస్థాయి అధికారులందరూ కూడా తమశాఖల పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని కూడా ప్రజలకు చేరువ చేయడానికి తమ వంతు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులకు ఎటువంటి ఇబ్బంది లేదని, కేంద్ర ప్రభుత్వం నుండి తగిన సహాయ సహకారాలు అందుతాయని ఎంపీ చెప్పారు.పార్లమెంట్ నియోజకవర్గాల సమస్యల పరిష్కారానికి పది పార్లమెంటు నియోజకవర్గాలను ఒక సీనియర్ కేంద్ర మంత్రికి కేటాయించినట్లు చెప్పారు.జిల్లాలోని మారుమూల గ్రామానికి కూడా రోడ్డు కనెక్టివిటీ కల్పించేందుకు ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన పథకాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిర్మిస్తున్న అన్ని గృహాలను కూడా పేదలకు ఉపయోగపడేలా త్వరగా నిర్మించాలన్నారు. జల్‌జీవన్ మిషన్, ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన, భేటీ బచావో భేటీ పడావో, పిఎం పోషణ (మిడే డే మీల్స్), జనని సురక్షి యోజన, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన,కస్తూర్బగాంధీ బాలికల విద్యాలయాలు,సామాజిక పింఛన్లు, ఉపాధిహామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్ మొదల్కైన పథకాలను సక్రమంగా వినియోగించుకునేందకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలన్నారు.జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై ప్రజా ప్రతినిధులు గ్రామాల్లోని రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సంక్షేమ,అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పేర్కొన్నారు.ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో వసతి గదినే తరగతి గదిగా వినియోగించుకుంటూ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సరిపడినన్ని అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు,జడ్పిటిసిలు,ఎంపీపీలు, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డి ఆర్ డి ఏ,డ్వామా, ఐసిడిఎస్,హౌసింగ్,ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్లు నాగరాజుకుమారి,గంగాభవాని,సుశీల, వేణుగోపాల్,శ్రీనివాసులు,డీఈవో బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి,పంచాయతీ రాజ్ ఎస్ఈ అశోక్ కుమార్,విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్,డిప్యూటీ డిఎంహెచ్వో ఖాదరవల్లి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

**పుల్లలచెరువు-నవభూమి:** మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అధినేత. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మది దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. మండల సచివాలయ కన్వీనర్ దామకాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో నిర్వహించారు అందులో భాగంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహం దగ్గర కేకును కట్ చేశారు.పేద మహిళలకు చీరలను పంపిణీ చేసి. పుల్లలచెరువు ప్రభుత్వ హాస్పటల్ నందు 50 మందికి పాలు. బ్రెడ్.ను అందజేశారు ఈ కార్యక్రమంలో. కే ఉమామహేశ్వరరావు. అరుణ. కొర్లగుంట జానకి రఘు. లింగంగుంట్ల ప్రసాదు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజన



**అనంతపురం డిసెంబర్ 21 నవభూమి** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, శ్రీ సత్య సాయి జిల్లా మైనారిటీ శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు నిర్వహించిన తేనేటి విందు ,క్రిస్మస్ వేడుకలలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, కేక్ కట్ చేసి సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ శాంతి, స్నేహం, ప్రేమకు గుర్తుగా, లోక రక్షకుడైన ఏసు ప్రభువు పుట్టిన రోజును క్రిస్మస్ గా జరుపుకుంటామని, ఈ క్రిస్మస్ పర్వదినంలో మనకు కనపడే క్రిస్మస్ చెట్టు నుండి శాంతాక్లాజ్ దాకా ప్రతి ఒక్కటి ప్రత్యేకంగా, ప్రేమకు, కొత్త ఆశలకు ప్రతిరూపంగా ఉంటాయు, ఆ ప్రభువు కృపకు జిల్లా ప్రజలందరూ పాత్రులు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి , హిందూపురం పార్లమెంట్ సభ్యులు, మడకశిర శాసన సభ సభ్యులు, సత్య సాయి జిల్లా కలెక్టరు, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా స్థాయి అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, మైనారిటీ శాఖ అధికారులు, పాస్టర్లు పెద్ద ఎత్తున క్రిస్టియన్ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## నేటి నుండి రావులపాలెంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

### ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్

**రావులపాలెం, (నవభూమి విలేకరి):**రావులపాలెం సిఆర్సీ ఆధ్వర్యంలో ఈనెల 22 నుండి 25 వరకు ఏపీ స్టేట్ బాయ్స్ అండ్ గర్ల్స్ కబాడీ ఛాంపియన్షిప్ పోటీలు జరుగుతాయని గొలుగూరి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం రావులపాలెం సిఆర్ సి లో ఆయన మాట్లాడుతూ 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పోటీలు ప్రారంభమౌతాయని తెలిపారు. నాలుగు రోజులు పాటు జరిగే ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల నుంచి బాల బాలికలు పాల్గొంటారని ఆయన తెలిపారు.25వ తేదీ సాయంత్రం 5 గంటలకు బహుమతుల ప్రదానోత్సవం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధ్యక్షతన జరిగే బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, క్రీడలు, రవాణా శాఖ మంత్రి ఎమ్. రామ్ ప్రసాద్ రెడ్డి,అమలాపురం ఎంపి గంటి హరిష్ మాధుర్,ఎస్.ఎ.పి. చైర్మన్ ఎ. రవినాయుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం, కొత్తపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్,రావులపాలెం జెఎసి నాయకులు ఆకుల రామకృష్ణ,మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కె.వి. సత్యనారాయణ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ యలమంచిలి శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో. కర్రీ అశోక్ రెడ్డి, అర్జున్ రావుతదితరులు పాల్గొన్నారు



### త్వరలోనే పేరూరు ప్రాజెక్టు పనులు

# ప్రారంభిస్తాం:పరిటాల సునీత

- పేరూరు ప్రాజెక్టు కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం
- ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలు
- 1కోటి 21లక్షలతో గేట్ల మరమ్మతు పనులు ప్రారంభించిన సునీత
- ఆయకట్టుకు నీరు విడుదల చేసే రోజులు చూస్తారు

**అనంతపురం డిసెంబర్ 21 నవభూమి** మరికొన్ని రోజుల్లో హంద్రీనీవా నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభమవుతాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. పేరూరు ప్రాజెక్టు కమిటీకి శనివారం జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. పేరూరు, మద్దలచెరువు, గాండ్లపర్తి, తగరకుంట, పాలచర్లకు చెందిన సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కలిసి పేరూరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మలను ఎన్నుకున్నారు. ఈపదవులకు ఎలాంటి పోటీ లేకపోవడంతో ఏకగ్రీవమయ్యాయి. పేరూరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గా పేరూరు గ్రామానికి చెందిన కురుబ కోటే లక్ష్మీనారాయణ రెడ్డి, వైస్ ఛైర్మన్ గా భోగినేపల్లి గ్రామానికి చెందిన పెనకలపాటి లక్ష్మన్నలు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలు అందజేశారు. పేరూరు ప్రాజెక్టు గేట్ల మరమ్మతుల కోసం కోటి 21లక్షల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయగా.. ఈ పనులను ఎమ్మెల్యే సునీత నూతన కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లను అభినందించారు. గతంలో పేరూరు ప్రాజెక్టుకు నీరు వచ్చినా.. కేవలం అలంకార ప్రాయంగా మార్చారన్నారు. కనీసం గేట్ల మరమ్మతులకు కూడా నిధులు ఇవ్వకపోవడం వలన నీరు వచ్చినా ఉపయోగం లేకుండా చేశారన్నారు. ఈ సారి కచ్చితంగా పేరూరు ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని.. హంద్రీనీవా నీటితో ప్రాజెక్టును నింపుతామన్నారు. అయితే ఇప్పటికే సేకరించిన భూములకు పరిహారం ప్రస్తుత ధరల ప్రకారం ఇవ్వాల్సి ఉందని.. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా సానుకూలత వ్యక్తం చేసినట్టు చెప్పారు. రైతులకు పరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు ప్రారంభిస్తామని ఆమె స్పష్టం చేశారు. పేరూరు ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టుకు నీరు ఇచ్చే రోజులు త్వరలోనే వస్తాయని ఎమ్మెల్యే సునీత అన్నారు...





### లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై

# డిస్టిక్ లెవెల్ అడ్వైజరి సమావేశం

**అనంతపురం డిసెంబర్ 21 నవభూమి** డీఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం, డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగినది . ఈ సమావేశంలో కమిటీ పలు తీర్మానాలు చేయడం జరిగినది,ముఖ్యంగా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం , జిల్లాలో పగడ్బందీగా అమలుపరిచే విధంగా యంత్రాంగం పలు చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా ఈ చట్టంపై ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు, ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను తెలియపరచాలని రైల్వే స్టేషన్లో ,బస్టాండ్ లో మొదలగు జన సంచార ప్రదేశాలలో ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ లు ఏర్పాటు చేయాలని అలాగేసచివాలయం ,అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తీర్మానించారు ఇంటర్ స్టేట్ కర్ణాటక సరిహద్దు జిల్లాల అధికారులతో, కోఆర్డినేషన్ మీటింగ్ జరపాలని తద్ ద్వారా అన్ని ప్రాంతాలలో లింగ నిర్ధారణ జరగ కుండ తగు చర్యలు చెప్పట్టాలని సూచించారు, అలాగే ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఈ చట్టం పై అవగాహన కోసం బోర్డ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు, జూనియర్ కళాశాలలో పాఠశాలలో కూడా వైద్య సిబ్బంది ఈ చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు, స్కానింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసినటువంటి ఆసుపత్రి యాజమాన్యం. డాక్టర్స్ ఎట్టి పరిస్థితులలోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని చట్టం అతిక్రమించినచో చర్యలు తీసుకోవడం జరుగుతుందని , అలాగే లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించిన, లేదా ప్రోత్సహించిన అట్టి వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు,ఈ సమావేశం లో ప్రోగ్రాం అధికారులు డా సుజాత, డా యుగంధర్, డా అనుపమ, డా రవిశంకర్, సర్వజన ఆస్పత్రి చిన్నపిల్లల నిపుణులు డా రవికుమార్, స్త్రీ విభాగం నిపుణులు డా నిస్సార్ బేగం,,, డా ప్రసన్న భారతి, పేతాలజిస్ట్, డా లక్ష్మి ,డిపిఆర్ఓ గురుమూర్తి, డెమో, త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ ఈ ఓ గంగాధర్, ఐసిడిఎస్, సి డి పి ఓ వెంకట కుమారి, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు , ఆర్డిటి డాక్టర్ దుర్గేష్, రెడ్స్ అనిత, హెడ్స్ రామ్మోహన్, ఆరోగ్య బోధకులు వేణు, వెంకటేష్, శ్రీకాంత్, లీగల్ అడ్వైజర్ , ఆషారాణి, మొదలగు వారు పాల్గొన్నారు,



# సభ్యత్వ నమోదు కోసం అర్బన్‌లో కొనసాగుతున్న విరాళాలు

### 50వేలు అందజేసిన మాజీ కార్పొరేటర్ సరళ

### టార్గెట్ చేరుకునే వరకు నాయకులు కష్టపడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన



**అనంతపురం డిసెంబర్ 21 నవభూమి** తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కోసం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో విరాళాలు కొనసాగుతున్నాయి. తాజాగా మాజీ కార్పొరేటర్, 43వ డివిజన్ ఇన్చార్జ్ సరళ 50వేల విరాళాన్ని అందజేశారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్ కు 43వ డివిజన్ నాయకులతో కలసి అందించారు. మాజీ కార్పొరేటర్ సరళని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పార్టీకి సానుభూతిపరులుగా ఉండి.. ఆర్థిక స్తోమత కారణంగా సభ్యత్వాలు నమోదు చేసుకోలేకపోతున్న వారిని గుర్తించాలన్నారు. ఇలాంటి విరాళాల ద్వారా ఎక్కువ మందికి మేలు చేసిన వారు అవుతారని అన్నారు. చాలా మంది సభ్యత్వాల నమోదు చేసుకునేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని.. నాయకులు వారి దగ్గరికి వెళ్లి ప్రోత్సహించాలన్నారు. కొన్ని డివిజన్లలో సభ్యత్వాల సంఖ్య తక్కువగా ఉందని.. మనం అనుకున్న లక్ష్యం చేరుకునే వరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. పంచాయతీల పరిధిలో కూడా ఇంకా సభ్యత్వాలు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సల్మాన్, బన్నీ, భరత్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాపై బీఎస్పీ నాయకులు ఫిర్యాదు



**బాపట్ల–నవభుమి :** పార్లమెంటు నిండు సభలో భారత రాజ్యాంగంచే ప్రజాస్వామ్యంలో ఎన్నుకోబడిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలుపై బహుజన సమాజ్ పార్టీ నాయకులు పట్టణ సిఐ అహ్మద్ జానీకి ఫిర్యాదు చేశారు.కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలు వెంటనే వెనక్కి తీసుకొని తక్షణమే క్షమాపణలు చెప్పాలని కోరారు.దేశ ప్రజలు దేవుడిలా కొలిచే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హేళన చేస్తూ మాట్లాడిన మాటలపై తీవ్రంగా ఖండిరచారు.ఏ దేవుడిన్కెనా తలుచుకుంటే మోక్షం గలుగుద్దని అన్నటువంటి అమిత్ షాపై ఎస్సీ,ఎస్టీ తెగల అత్యాచార నిరోధక చట్టం 1989,సెక్షన్ 3 సబ్ సెక్షన్ లిఖితపూర్వక రాతల ద్వారా కానీ లేదా నోటి మాటల ద్వారా కానీ ఇతర విధాలుగా గాని షెడ్యూల్ కులాలు లేక షెడ్యూల్ తెగలకు చెందినవారు,అత్యంత భక్తి ప్రవక్తలతో గౌరవించే కీర్తిశేషుడ్కెన వ్యక్తిని అవమానించడం బాధాకరం అన్నారు.భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవమానించడం 140 కోట్ల భారత దేశప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించినట్టే భావిస్తూ కేంద్ర హెూం మంత్రి అమిత్ షాపై ఎస్సీ,ఎస్టీ గల అత్యాచార నిరోధక చట్టం1989 ప్రకారం నమోదు చేయవలసిందిగా బహుజన సమాజ్ పార్టీ తరుపున కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ గుదే రాజారావు,జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు,మహిళా అధ్యక్షురాలు పాలపర్తి సంతమ్మ,గడ్డం ఏలియా సీనియర్ నాయకులు బడుగు కిషోర్ షేక్ కరీం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు







**దెందులూరు డిసెంబర్ 21 నవభూమి** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఏలూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి నాని ఆధ్వర్యంలో మందూరు దోసపాడు ఏలూరులోని దెందులూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో వైసిపి అధినేత. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సొంత స్థలం ఉండి గృహ నిర్మాణ నిర్మాణం కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చు

### ఎమ్మెల్యే నరేంద్ర వర్మరాజు

**బాపట్ల – నవభూమి :** సొంత స్థలం ఉండి గృహ నిర్మాణ సంస్థ నుండి గృహనిర్మాణం మంజూరు కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చుని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు.స్థానిక బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజుకి హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు మాట్లాడుతూ సొంత స్థలం ఉండి గృహ నిర్మాణ సంస్థ నుండి గృహనిర్మాణం మంజూరు కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు.బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు సంబంధించి సొంత స్థలం ఉండి గృహము నిర్మాణం చేసుకోవాలనుకున్నవారికి బి.ఎల్.సి స్కీం కింద మొత్తం 300 ఇళు ్ళ మంజూరు చేయగా ఒక్కొక్క ఇంటికి రూ.2.5 లక్షలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు.కూటమి ప్రభుత్వంలోనే పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుతుందని బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని సొంత స్థలం కలిగి వున్న లబ్ధిదారులు దరఖాస్తు చేసూకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పి.డి హౌసింగ్ వై.వెంకటేశ్వర్లు,డి.ఈ హౌసింగ్ బాపట్ల కట్టా శ్రీనివాస్,ఎ.ఈ హౌసింగ్ బాపట్ల జి.వి.ఎస్ ప్రసాదరావు పాల్గొన్నారు.



# ఫిర్యాదుల పరిష్కారానికి సమర్థవంతంగా పనిచేయాలి: కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం.డిసెంబర్21.(నవభూమి ప్రతినిధి) .** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రెవెన్యూ డివిజన్లు మండల స్థాయిలో ప్రజా ఫిర్యాదులను సక్రమ పద్ధతిలో పరిష్కరించేందుకు సమర్ధవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ శనివారం అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను . నూటికి నూరు శాతం పరిష్కారం చూపాలన్నారు ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు. తప్పనిసరిగా డివిజన్ మండల స్థాయి అధికారులు హాజరు అవ్వాలని అన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన జై గౌడ సంఘం జిల్లా నాయకులు

### దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నూతి రవీందర్ గౌడ్

### చల్ల చింతలపూడిలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నూతి రవీందర్ గౌడ్





**దెందులూరు డిసెంబర్ 21 నవభూమి** బీసీలకు రాజ్యాధికారం రావాలనే ఉద్దేశంతోనే తాను దెందులూరు అసెంబ్లీ ఎమ్మెల్యే ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశానని తనకున్న దాంట్లోనే నలుగురికి సహాయం చేస్తూ ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తానని చల్ల చింతలపూడి గ్రామానికి చెందిన జై గౌడ సంఘం జిల్లా నాయకులు. దెందులూరు అసెంబ్లీ నియోజవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నూతి రవీందర్ గౌడ్ బొమ్మగాని బాలకృష్ణ సహకారంతో దుప్పట్లు అందిస్తున్నానన్నారు. శుక్రవారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని గౌడ వీధిలో స్థానిక గౌడ్ సంఘం నాయకులతో కలసి. వాతావరణంలో చలిగాలులు చలికాలం నిమిత్తం వృద్ధులు చలికి ఇబ్బంది పడకుండా ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నూతి రవీంద్ర గౌడ్ దుప్పళ్ళు పంపిణీ చేశారు



## ప్రజా సంక్షేమ సారథి వైయస్ జగన్మోహన్




**బాపట్ల – నవభూమి :** సంక్షేమ పథకాల ప్రదాత,ప్రజా సంక్షేమ సారథి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు అన్నారు.సుధీర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఏర్పాటు చేశారు.పట్టణంలోని వైఎస్ఆర్సీపీ కార్యాలయం బయట పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వైఎస్ జగన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి నాయకత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఎంతో సంతోషంగా ఉందన్నారు.నవరత్న పథకాలను మధ్యతరగతి,పేద ప్రజలకు,అందించిన ఏకైక వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే ఈ ఘనత దక్కుతుందన్నారు.పేదల సంక్షేమమే పాలనగా సాగించిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రానికి మంచి పరిపాలన అధ్యక్షులుగా కొనసాగారన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహోత్తరమైన సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలచిపోయారన్నారు.స్వలాభాన్ని మరచి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ముఖ్య లక్ష్యంగా ముందుకు వెళ్లిన ఏకైక వ్యక్తి మాజీ మంత్రి జగన్ అన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేవన్నారు.ఆయన చేపట్టిన ప్రతి పథకం పారదర్శకంగా ఉంటుందని,అవినీతి రహిత పాలన ఆయన పాలనలోనే సాధ్యమైందన్నారు.ఆయన ఐదు సంవత్సరాల పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని నిత్యం ప్రజా సంక్షేమ కోసం పరితపించే మాజీ సీఎం జగన్ వేడుకలు ఎన్నో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి,వైసీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య,గవిని కృష్ణమూర్తి,గొర్రెముచ్చు పుష్పరాజ్యం,కొక్కిలిగడ్డ చెంచయ్య,అడే కేథరిన్ రాజు,ఎల్లావుల సోహిత్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు

**బాపట్ల – నవభూమి :** పేదవాడి ప్రతి గుండెని సంక్షేమ పథకాలతో తాకి ఏపీని అభివృద్ధి పథంలో నడిపిన జననేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన్ రెడ్డి అన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జన్మదిన వేడుకలు పట్టణంలోని కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద,కర్లపాలెం ఐలాండ్ సెంటర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద,పిట్టలవానిపాలెం ప్రధాన కేంద్రంగా వరకు గాదె యువసేన ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి,కేక్ కట్ చేసి జగన్ మోహన్ రెడ్డికి పుట్టినా రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి ప్రతి గుండెని సంక్షేమ పథకాలతో తాకి ఏపీని అభివృద్ధి పథాన నడిపిన జననేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు పండగలా జరుపుకుంటున్నారన్నారు.రాష్ట్ర ప్రజలకి సంక్షేమ పాలనను అందించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పరిపాలన సువర్ణ అక్షరాలతో లిఖించబడినదన్నారు.ఆయన పుట్టిన రోజును రాష్ట్రమంతా కూడా ఒక పండగ వాతావరణం నెలకొందని మరల 2029 సంవత్సరంలో మా నాయకుడిని సీఎం చేసుకోవడం కోసం పార్టీ అంతా ఒక కుటుంబంగా ముందుకు సాగుతూ ప్రతి కార్యకర్తను కలుపుకొని నిరంతరం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద గొల్లపాలెం సర్పంచ్ యాల్లావుల సురేష్,గోవతొటి విజయ్,వైఎస్ఆర్ సీపీ నాయకులు దేగల రవి రెడ్డి,అజీమ్ ఖాన్,నాగిరెడ్డి,సమరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.



## నీటి సంఘాల వ్యవస్థలన్నీ పునర్జీవం పోసుకుంటున్నాయి

### జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్ధసారధి



**బాపట్ల – నవభూమి :** అలంకారప్రాయంగా మారిన సాగు నీటి సంఘాల వ్యవస్థలన్నీ పునర్జీవం పోసుకుంటున్నాయని జిల్లా ఇంచార్జి మంత్రి,రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు.బాపట్ల జిల్లా పరిధిలోని కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలు అమర్తలూరు మండలం కూచిపూడి గ్రామంలోని జల వనరుల శాఖ డిఈ కార్యాలయంలో శనివారం జరిగాయి.చైర్మన్ పదవికి పంతాని మురళీధర్,వైస్ చైర్మన్ పదవికి నువ్వుల సునీల్ చౌదరి నామినేషన్ దాఖలు చేశారు.సంఘాల కమిటీ సభ్యులంతా వారిరువురికే మద్దతునిచ్చారు.దీంతో ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి,జిల్లా వనరుల శాఖ ఎస్ఈ ఎస్కె అభూతలీమ్ అధికారికంగా ప్రకటించారు. చైర్మన్‌గా పంతాని మురళీధర్, వైస్ చైర్మన్‌గా నువ్వుల సునీల్ చౌదరి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.కార్యక్రమానికి హాజరైన జిల్లా ఇంచార్జి మంత్రి పార్ధసారధి నీటి సంఘాల చైర్మన్,వైస్ చైర్మన్‌లకు అభినందనలు తెలిపారు.అనంతరం ఎన్నికైన వారికి వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు,ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు,అధికారులు అభినందనలు తెలిపారు.ప్రతి చివరి భూమికి సాగు నీరు తీసుకువెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇంచార్జి మంత్రి పార్ధసారధి తెలిపారు.జలవనరులు,వ్యవసాయ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు.వ్యవసాయంపై ఆధారపడిన రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడానికి సీఎం అహర్నిశల పనిచేస్తున్నారన్నారు.నీటి సంఘాల వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారన్నారు.వ్యవసాయ రంగంలో అడ్డంకులన్నీ తొలగించి,రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవడానికి సాగునీటి సంఘాల వ్యవస్థ చాలా అవసరమని ప్రభుత్వం గుర్తించిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలతో నిర్వీర్యం అయిపోతున్న నీటి సంఘాలు పునర్జీవం పోసుకుంటున్నాయని వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగాయన్నారు.ఇందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,హెచ్ ఆర్ డి,విద్యాశాఖాలమంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులంతా కలిసి పనిచేస్తున్నారన్నారు.సంఘాలు బలంగా ఉంటే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. దీంతో కృష్ణ పశ్చిమ డెల్టా కింద ఉన్న నీటి సంఘాలన్నీ బలంగా మారుతాయన్నారు.తద్వారా రైతులు లబ్ధి పొందుతారని చెప్పారు.పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ఇప్పటికే జాప్యంపై ప్రభుత్వానికి రూ.వేలకోట్ల నష్టం వచ్చిందన్నారు.ఇకనుంచి జాప్యం లేకుండా నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.గడిచిన ఐదేళ్లలో రైతులు సుమారుగా రూ.పదివేల కోట్లు నష్ట పోయారన్నారు.చింతలపూడి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటుందన్నారు.ప్రజలకు మెరుగైన పాలన అందించే దిశగా ప్రజాప్రతినిధులంతా ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు.రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన సాగుతోందని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు ఎంతో మేలు జరుగుతోందన్నారు.రైతుల సంక్షేమమే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు.రైతుల అభివృద్ధి కొరకు నీటి సంఘాల ఎన్నికలు జరిగాయన్నారు.రైతుల అభివృద్ధికి వారే పరిపాలన సాగించుకునే వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేస్తుందని పత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు తెలిపారు.రైతులే రాజులు కావాలని ప్రభుత్వం ఉద్దేశించిందన్నారు. ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు.రైతుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం పాటుపడుతోందన్నారు.ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారి ఎస్కె అభూతలీమ్,జలవనరుల ప్రాజెక్టు గుంటూరు ఎస్ఈ పి.వెంకటరత్నం,రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి,సహాయ ఎన్నికల అధికారి,చీరాల డిఈ ఎన్ కె వి.ప్రసాద్,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాలలో పిర్యాదుల పెట్టే తప్పకుండా ఉండాలి

### చైల్డ్ రైట్స్ కమిషన్ మేంబర్ బి.పద్మావతి

**బాపట్ల – నవభూమి :** ప్రతి పాఠశాలలో పిర్యాదుల పెట్టే తప్పకుండా ఉండాలని దాని యొక్క తాళాలు ఒకటి ఎంఈఓ వద్ద,ఒకటి మహిళా పోలీస్ వద్ద ఉంచాలని చైల్డ్ రైట్స్ కమిషన్ మేంబర్ బి.పద్మావతి అన్నారు.శనివారం జిల్లా స్థాయిలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ప్రతినెల ఈ కంప్లెంట్ బాక్స్‌ని సిపిసి కమిటీ సమక్షంలో తెంచి సమస్యలు పరిష్కరించాలి,దానికి సంబంధించిన రికార్డు తప్పకుండా మెయింటెన్ చేయాలి అని తెలియజేశారు.ప్రైవేటు పాఠశాలలు,కళాశాలలకు సంబంధించి అన్ని రకాల సర్టిఫికెట్స్ వెరిఫై చేసి సరిగా ఉన్నాయో లేదో చూడమని డిఇఓకి,డిఐఈఓకి ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంకు గైరు హాజరైన హెచ్ఎంలకు అందరికీ చార్జి మెమో ఇవ్వవలసిందిగా ఆదేశించారు.ఆర్టీఇ 12(1)సి ప్రకారం ఫ్రీ ఎడ్యుకేషన్‌లో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులపై ఫీజు వసూలుకు, తల్లికి వందనం డబ్బులు పడేంత వరకు ఒత్తిడి చేయరాదని తెలిపారు.మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం నిర్ణయించిన మెనూ తప్పకుండా పాటించాలి అని,స్కూల్లోనే వండి వడ్డించాలి అని,నాణ్యతగా ఉండాలి అని తెలియజేశారు.ప్రహరీ క్లబ్స్ ఏర్పాటు చేయాలి,ప్రతి క్లాస్‌కి ఫ్రెండ్ టీచర్ ఉండాలన్నారు.క్లబ్ నిర్వహించే సమయంలో మండల విద్యాశాఖధికారులు,మహిళా పోలీసుల ఆహ్వానించాలన్నారు.పై విషయాలు అన్ని ప్రతి పాఠశాలలో ఉండేవిధంగా ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాశాఖాధికారి,ఉపవిద్యశాఖాధికారులు,జిల్లా విద్యాశాఖాధికారి చర్యలు తీసుకోవాలి అని ఆదేశించినారు.ఈ కార్యక్రమంకు బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి యస్.పురుషోత్తం,సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ఇ.మురళీ,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి పి.యర్రయ,ఉప విద్యాశాఖాదికారి శ్రీనివాసరావు,మండల విద్యాశాఖాధికారులు,అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కళాశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.



## హెల్మెట్ ధరించండి...ప్రాణాలు కాపాడుకోండి

### చీరాల డిఎస్పి మహమ్మద్ మొయిన్








**మేదరమెట్ల, డిసెంబర్ 21 (నవభూమి)** మేదరమెట్ల స్థానిక కొరిసపాడు పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన రహదారులలో ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని ప్రాణాలు కాపాడుకోవాలని ర్యాలీగా రావినూతల రోడ్డు వరకు చీరాల డిఎస్పి మహమ్మద్ మెయిన్ ఆధ్వర్యంలో పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని లేనిపక్షంలో పెనాల్టీలు విధించే పరిస్థితి ఆర్థిక నష్టానికి దారి తీయడంతో ఎంతో బాధ కలుగుతుందని వాహన చోదకులు గుర్తించుకోవాలన్నారు. పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తూ వారిని కాపాడే బాధ్యత తీసుకోవడంలో నిత్యం అవగాహన కల్పిస్తూ ప్రజలతో మమేకమై వారి భద్రత కొరకు నిరంతరం పనిచేస్తారని దాంతోపాటు వాహనదారులు కూడా తమ కుటుంబం కోసం వారి భవిష్యత్తు కోసం మీ తోడు అవసరం అని తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకునే విధంగా హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని భావించాలని కోరారు. కార్యక్రమం లో సీఐ మల్లికార్జునరావు, మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ, కొరిసపాడు ఎస్సై వై సురేష్, పంగులూరు ఎస్సై వినోద్ బాబు, కానిస్టేబుళ్లు మరియు పలు గ్రామాల వాహన చోదకులు ప్రజలు పాల్గొన్నారు.

## డెల్టా సాగునీటి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులుగా.గుబ్బల శ్రీనివాస్

**అమలాపురం.డిసెంబర్ 21.(నవభూమి ప్రతినిధి)** గోదావరి డెల్టా నీటి వినియోగదారుల ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులుగా గుబ్బల శ్రీనివాస్ . ఉపాధ్యక్షులుగా కరుటూరి నరసింహారావు లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు . జల వనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ బి శ్రీనివాస్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన 10 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు అధ్యక్షులు ఉపాధ్యక్షు లు అని తెలిపారు ఈనెల 14వ తేదీన కోనసీమ జిల్లాలోని గోదావరి తూర్పు మధ్య డెల్టా లోని 83 సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికల నిర్వహించినట్లు వీటిలో గోదావరి మధ్య డెల్టా పరిధిలోని 56 వినియోగదారుల సంఘాలు ఉన్నాయని అది విధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 15 డిస్ట్రిబ్యూటరీ సంఘాలు ఉండగా గోదావరి మధ్య డెల్టాకు సంబంధించి పది డిస్ట్రిబ్యూటరీ సంఘాలు ఉన్నాయి అన్నారు ఈ పది సంఘాల వారు గోదావరి మధ్య డెల్టా ప్రాజెక్ట్ కమిటీకి అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొనట్లు ఆయన తెలిపారు.



# ఆపదలో ఉన్నవ్యక్తికి ఆపన్న హస్తం

◆ మానవత్వాన్ని చాడుకున్న అంబేద్కర్ యువజన స్వచ్ఛంద సంస్థ సభ్యులు,జట్పీటీసి చక్రవర్తి

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 21 (నవభూమి):** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి కుటుంబానికి నందవరం గ్రామ అంబేద్కర్ యువజన స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆ కుటుంబానికి కొంత సహాయం కొండంత అండగా నిలుస్తుందని భావించి కొంత సుధేష్ తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం చేసి మానవతా దృక్పధం చాటుకున్నారు.వంద రూపాయలు ఇతరులకు ఉచితంగా ఇవ్వలంటే పది సార్లు , పది రకాలుగా ఆలోచించే నేటి కాలంలో , మానవ సేవయే మాధవ సేవగా , ప్రార్థించే పెదవులకన్న సహాయం చేసే చేతులే మిన్న అన్న మాతృమూర్తి మథర్ థెరీసా స్ఫూర్తితో మరోసారి మానవత్వాన్ని చాటుకున్న ,అంబేద్కర్ యువజన సంఘం , చేయూత స్వచ్ఛంద సంస్థ సభ్యులు , మరియు మానవతావాదులు ప్రమాదంలో గాయపడిన యువకుడి కుటుంబానికి ఆర్థిక చేయూత డెబ్బై ఏడు వేల నగదును భాదితుని తల్లిదండ్రులకు అందించారు.సోమవారం ఉదయం నందవరం – నాగలదిన్నె రోడ్డు లో ఆటో– ట్రాక్టరు ప్రమాదంలో చేయి కోల్పోయి , తీవ్ర గాయాలతో కర్నూలు లో ఓ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సుధేష్ కు మెరుగైన వైద్య ఖర్చులు , మరియు అతని కుటుంబానికి ఆర్థిక చేయూత నిమిత్తం నందవరం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు , జట్పీటీసి నిఖిల్ చక్రవర్తి , మానవతాదులు స్పందించి తమ వంతుగా మొత్తం డెబ్బై ఏడు వేల రూపాయల నగదును , భాదితుడు సుధేష్ తల్లిదండ్రులకు అందజేశారు , అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు , మండల ప్రతినిధి , మానవతావాదులు మానవతా దృక్పధంతో చేసిన ఆర్థిక సహాయానికి సమాజం నుండి అభినందనలు తెలుపుతూ తమనూ ఇలాంటి మంచి కార్యక్రమాలలో




భాగస్వామ్యం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో ఎంఈఫ్ జిల్లా ఉపాధ్యక్షులు , అధ్యాపకులు ప్రకాశం , జట్పీటీసి నిఖిల్ చక్రవర్తి , యువరాజు , ప్రతాప్ , బాలరాజు యువజన సంఘం సభ్యులు వినోద్ కుమార్ రాజు , చంద్ర ,దినాకర్ , నాగేంద్ర, అనిల్ ,పాల్గొన్నారు.

### ఘనంగా వైయస్ జగన్

# పుట్టినరోజు వేడుకలు

◆ బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుర్చీలు బెడ్ సీట్లు పంపిణీ



**ఎమ్మిగనూరు, డిసెంబర్ 21 (నవభూమి):** ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మిగనూర్ నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక, ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుట్టా శివ నీలకంఠ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, అనుబంధ విభాగాల రాష్ట్ర వీర శైవ లింగాయత్ అధ్యక్షులు రుద్ర గౌడ్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు పండుగల కనిపిస్తుందని, జగన్మోహన్ రెడ్డి ఎల్లవేళలా బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలని ఎన్నో పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది అని అన్నారు. పుట్టినరోజు సందర్భంగా.వైయస్ విగ్రహానికి పూలమాల వేసి భారీ జనసంద్రం మధ్య కేక్ కట్ చేశారు.బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేసి బుట్ట ఫౌండేషన్ తరపున ప్రభుత్వ ఆసుపత్రికి 200 కుర్చీలు మరియు బెడ్ షీట్లు, పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు సహకరిస్తే మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని బుట్ట శివ నీలకంఠ గారు అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఇన్చార్జులు, కో ఆప్షన్ నెంబర్లు, మండల నాయకులు, ఆయా గ్రామ నాయకులు, జెడ్పిటిసిలు,ఎంపీపీలు,ఎంపిటిసిలు, సర్పంచులు, ఉప సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొని విజయవంతం చేశారు.



## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుక





**యర్రగొండపాలెం (నవభూమి):** యర్రగొండపాలెం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ పుట్టినరోజు వేడుకలు. ఘనంగా నిర్వహించారు,యర్రగొండపాలెం పట్టణంలో వైయస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్,వైసీపీ ప్రజాప్రతినిధులు,వైసీపీ నాయకులు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి సంబరాలు చేసుకున్న శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ , వైసీపీ ప్రజాప్రతినిధులు,వైసీపీ నాయకులు,అభిమానులు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 1000 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు,పండ్లు, చీరలు పంపిణీ చేసిన యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ,మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు.

## ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



**యర్రగొండపాలెం (నవభూమి):**పుల్లలచెరువు మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అధినేత. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మది దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. మండల సచివాలయ కన్వీనర్ దామకాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో నిర్వహించారు అందులో భాగంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహం దగ్గర కేకును కట్ చేశారు.పేద మహిళలకు చీరలను పంపిణీ చేసి. పుల్లలచెరువు ప్రభుత్వ హాస్పటల్ నందు 50 మందికి పాలు. బ్రెడ్.ను అందజేశారు ఈ కార్యక్రమంలో. కే ఉమామహేశ్వరరావు. అరుణ. కొర్లగుంట జానకి రఘు. లింగంగుంట్ల ప్రసాదు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం బాధాకరం.. జిల్లా ఎస్పీ



**మడకశిర,డిసెంబర్ 21,నవభూమి:** రోడ్డు ప్రమాదం బాధాకరమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. శనివారంమడకశిర మండలం బుళ్ళసముద్రం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాద విషయం తెలిసిన వెంటనే శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న సంఘటన స్థలాన్ని సందర్శించారు.రోడ్డు ప్రమాదానికి గల కారణాలను పోలీసు అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.క్షతగాత్రులు అమరాపురం మండలం కే యన్ పల్లి గ్రామానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. టెంపో వాహనంలో తిరుమల వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా బుళ్ళసముద్రం వద్ద ఈ సంఘటన ఎంతో బాధాకరమన్నారు. ఎస్పీ వెంట పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# జన హృదయ నేత... సంక్షేమ ప్రదాత

**మడకశిర,డిసెంబర్,21 నవభూమి:**దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకులు చేయని విధంగా కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని సచివాలయం కన్వీనర్ నాగేంద్ర పేర్కొన్నారు.

రొళ్ల మండల%శీ% తెలుగుండు గ్రామంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను సచివాలయం కన్వీనర్ నాగేంద్ర ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డి కు పుట్టినరోజు వేడుకలను ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగనన్న చేసిన అభివృద్ధికి నిదర్శనగా ప్రతి గ్రామంలో ఆయన జన్మదినాన్ని ప్రజలు జరుపుకుంటున్నారన్నారు.

### ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

జగనన్న తన పాలనలో పేదలకు నేరుగా ఎవరి ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు అందించారన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజల మోసపోయారన్నారు .కూటమి ప్రభుత్వం హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. టీడీపీ కి ఓట్లు వేసిన వాళ్ళు చంద్రబాబు నాయుడు మరికొంత ఎక్కువ హామీలు ఇవ్వడంతో ఓటు వేశామని, పింఛన్ల తప్ప ఆరు నెలలు అవుతున్నా సూపర్ సిక్స్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. జగనన్న పాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేయాలన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉన్న పింఛన్లని తొలగిస్తూ పేద ప్రజల కడుపు కొడుతున్నారన్నారు. సంపద సృష్టిస్తానంటూ గొప్పలు చెప్పిన చంద్రబాబు నాయుడు ఈరోజు రాష్ట్రాన్ని



అప్పులపాలు చేస్తూ... ప్రభుత్వ ఆస్తిని ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేస్తూ ఆ డబ్బుతో అమరావతిని నిర్మిస్తానంటూ ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు.

జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికలలో ప్రజలు గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జగనన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన సుఖసంతోషాలతో ఉండాలని దేవుణ్ణి కోరారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, హి కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**మడకశిర,డిసెంబర్21, నవభూమి:** జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు కోరారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని కలెక్టరేట్ కార్యాలయంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు శ్రీ బీకే పార్థసారధి అధ్యక్షతనతో జిల్లాస్థాయి అభివృద్ధి సమీక్ష(దిశ) కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం ఉద్దేశించి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ..జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందించేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. గత ఐదేళ్ల పాలనలో పెన్షన్ల ప్రక్రియ ఏవిధంగా తప్పుల తడకగా జరిగిందో, ఎన్ని అక్రమాలు జరిగాయో ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని సూచించారు.గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు, అన్యాయాలు ఈ పాలనలో జరిగితే ఎవరినీ ఉపేక్షించే పరిస్థితి ఉండదని, శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.అర్హతే ప్రామాణికంగా తీసుకుని పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని




రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఆహారంలో అందించే విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఫుడ్ పాయిజన్ వంటి ఘటనలో జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అధికారులు కృషి చేయాలని కాంక్షించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు సవితమ్మ, జిల్లా కలెక్టర్ చేతన్ ,జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### గాయపడిన వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఈరన్న

**మడకశిర,డిసెంబర్ 21నవభూమి:**మడకశిర మండలం బుళ్ళసముద్రం సమీపంలో తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మరణించారు.10 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం హిందూపురం,బెంగళూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..వీరందరూ గుడిబండ మండలం పల్లి గ్రామానికి చెందిన వారు. తలనీలాల కోసం తిరుపతికి వెళ్లి వస్తుండగా తిరుగు ప్రయాణంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న ప్రభుత్వాసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## బాపులపాడులో ఆక్రమణల తొలగింపు పేరుతో మద్యం మత్తులో పంచాయతీ సిబ్బంది, కార్మికుల అరాచకం

### చిరు వ్యాపారులపై ప్రతాపం.. ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వ్యాపారులు

**హనుమాన్‌జంక్షన్, డిసెంబర్ 20నవభూమి::** బాపులపాడు మండలం బాపులపాడు గ్రామంలోని రహదారులపై ఉన్న ఆక్రమణ తొలగింపులో భాగంగా విజయవాడ రోడ్డు, గుడివాడ రోడ్డు, నూజివీడు రోడ్ లో రహదారి డ్రైనేజీ, పుట్పుత్ పై ఉన్న ఆక్రమణ తొలగింపు కార్యక్రమం గురువారం ఉదయం గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికులు చేపట్టారు. ముందుగా ఉదయం విజయవాడ రోడ్ లోని రహదారి ఇరువైపులా డ్రైనేజి పై ఉన్న తొలగింపు కు రంగంలోకి దిగిన పంచాయతీ సిబ్బంది, కార్మికులు ఆక్రమణదారులపై దాదాపు దౌర్జన్యం చేసినంత పని చేశారు. రోడ్డు పక్కనే ఉన్న చిరు వ్యాపారులు పళ్ళ హాకర్లపై తమ ప్రతాపం చూపించారు. రహదారి పక్కనే ఉన్న బళ్లను పక్కకు లాగి వేస్తూ కొన్ని బళ్లను తమ వెంట తెచ్చుకున్న ట్రాక్టర్ లోకి ఎక్కించారు. రహదారి పక్కనే ఉన్న దుకాణం సముదాయాల బోర్డులను పెకలించి ట్రాక్టర్లో తీసుకెళ్లారు. కరోనా తర్వాత వ్యాపారాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ జోలికి రావద్దు అని వేడుకున్నప్పటికీ పంచాయతీ సిబ్బంది కనికరించలేదు. ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించాలంటే తప్పనిసరిగా పంచాయితీ ఈవో దగ్గరుండి ఆ పనులు చేయించాల్సి ఉంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు సిబ్బంది, కార్మికులు ఇష్టారాజ్యంగా ఆక్రమణ తొలగింపు చేపట్టారు. సాయంత్రానికి ఆక్రమణ ల తొలగింపు వద్దకు ఈవో వచ్చినప్పటి నుంచి పంచాయతీ సిబ్బంది, కార్మికులు మరింత రెచ్చిపోయి రౌడీల ప్రవర్తించారు. పూటుగా మద్యం సేవించిన సిబ్బంది దుకాణాల బోర్డులను రహదారి పక్కనున్న చిరు వ్యాపారులపై తమ ప్రతాపం చూపించారు. నూజివీడు రోడ్ లోని వెంకటేస్వరస్వామి గుడి వద్ద ఉన్న కూరగాయల కొట్టును ధ్వంసం చేశారు. కొంచెం టైం ఇస్తే తానే తొలగిస్తానని కూరగాయల దుకాణం నిర్వహిస్తున్న మహిళ చెప్తున్నా వినకుండా సిబ్బంది పైకప్పును కింద పడి వేసి ట్రాక్టర్లు వేసుకుపోయారు. రహదారి అంటే ఆర్ అండ్ బి ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను సైతం మద్యం మత్తులో ఉన్న సిబ్బంది తొలగించడానికి ప్రయత్నించగా స్థానికులు అడ్డుకున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటల్లోగా డ్రైనేజీ ఏర్పాటు చేసిన రేకులను తొలగించాలని దుకాణదారులకు ఈవో హుకుం జారీ చేశారు. గత కొంతకాలంగా పంచాయతీ సిబ్బంది ఇప్పటికి నాలుగు సార్లు తొలగించారని అనంతరం మళ్లీ తాము రేకులు ఏర్పాటు చేసుకోవడం ఖర్చుతో కూడుకున్న పని అని రేకుల వల్ల ట్రాఫిక్ ఏ విధమైన అంతరాయం లేనప్పుడు ఎందుకు తొలగించాలని స్థానికులు ఈఓ ని ప్రశ్నించారు. డ్రైనేజీ పంచాయతీ స్థలమని పంచాయతీ స్థలంలో ఆక్రమణలు ఎట్టి పరిస్థితుల్లో తొలగించాలని మళ్లీ వేసుకుంటే వేసుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.

**పంచాయతీ సిబ్బందిపై వ్యాపారుల ఆగ్రహం :**

వ్యాపారాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తమ పై ఈ విధంగా పంచాయతీ సిబ్బంది దాష్టికం ప్రదర్శించడం దారుణమని వ్యాపారాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారింది ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకోవచ్చని అనుకుంటున్న తరుణంలో పంచాయతీ సిబ్బంది ఈ విధంగా ప్రవర్తించడం దారుణమన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.